విశాలాంధ్ర

కథానిక

రెండు కన్నీటి చుక్కలు

వి. యస్. ఆర్. శర్మ

పచ్చని చేలమీది పిల్లగాలి చల్లగా వీస్తోంది. సన్నసన్నగా నెమ్మది నెమ్మదిగా క్రిందికి జారుతూ భూదేవిని ముద్దాడుతుంటున్నాయి. వాన జల్లులు పడిమటి కొండలలో పడుతున్న సూర్యబింబం సింధూరతిలకంతలెవుడి. రైలు ఎప్పుడు వస్తుందా అనే ఆతురతతో ఒకమూల కూర్చొని పట్టాలవైపు వెంకటేశ్వరరావు చూస్తున్నాడు. పదియేండ్ల పనివాడొకడు పట్టాలమధ్య పడివున్న బొగ్గును ఏరుకు పోతున్నాడు. "తప రాధబాబు మాత్రమేం చేశాడు?" అనుకోకుండా వచ్చింది. వాతకథలు అతని స్మృతిపథంలో తారాడసాగాయి.

వెంకటేశ్వరరావు బట్టల మిల్లులో గుమాస్తాగా పనిచేసేవాడు. నెలకు డబ్బైరూపాయలిచ్చేవారు. ఆనందంగా అర్ధాంగి శారదతో కాలంగడపేవాడు. కాలం రెండు మైలురాళ్ళు దాటి మూడుకు పరుగిడింది. మూడవ ప్రాణి తన కుటుంబంలో నివాస మేర్పరచుకొన్నది. ముద్దుగా రాధ బాబు అని నామకరణం చేశాడు తన చిట్టిబాబుకు. ఆనందంగా రోజులు గడచిపోతున్నాయి.

దీపావళి పండుగ వచ్చింది. కొత్త బట్టలు కొనుక్కువచ్చాడు. "రకరకాల బాణ సంచాతీసుకురండి. రాధబాబు చేత కాల్పిద్దాం" అని అర్థించింది అర్ధాంగి. కోరినప్రకారము అన్నీ తీసుకువచ్చాడు. దీపావళి అమావాస్య వచ్చింది. "ది దిబ్బూ దీపావళీ, మళ్ళీ వచ్చే నాడుల చవితీ" అని కేరింతాలు కొడుతూ బాణ సంచా కాల్చటానికి ఆరాటపడ్తున్నాడు రాధబాబు. ప్రమిదలతో యింటి ముంగిలిని దీపోత్సవ మొనర్చింది శారద. మానవ హృదయాలు కూడా ఈ వెలుగుతున్న ప్రమిదలు వలె స్వచ్ఛందంగా ఉండాలనే దీపావళి ఆశయం కాబోలు. చిట్టిబాబు చిన్ని చేతుల నుండి పువ్వులా రాల్తుంటే కేంతలు కొడ్తున్నాడు. మెల్లగా ప్రవేశించి చక్కగా ప్రకాశించి ఆఖరుకు అస్తమిస్తున్నాయి పువ్వొత్తుల నుండి జారే పూవులు. మానవులు కూడా యిదే విధంగా ఒక మాదిరిగానే ఆవిర్భవించి, నడుమ ప్రకాశించి ఆఖరుకు అంబుధిలో మునిగిపోతారు కాబోలు అని ఆలోచిస్తున్నాడు వెంకటేశ్వరరావు.

అరు సంవత్సరాలు అవలీలగా దాటిపోయాయి. వెంకటేశ్వరరావు పనిచేసే బట్టల మిల్లులో గొప్ప సంచలనం వచ్చింది. మూడువేలమంది కార్మికులకు భిక్షపెట్టే ఆ మిల్లు నిరుద్యోగానికి తావయింది. ఎగుమతులు లేవు. నష్టం వస్తోంది అనే సాకుతో అరువ దలమందిని అవలీలగా ఉద్యోగాలనుండి తొలగించారు. తనపనికూడా అట్లాగే అవుతుందేమోనని భయపడ్డాడు వెంకటేశ్వరరావు.

గుడివాడనుండి తన తండ్రికిజబ్బుగా నున్నదని జాబు వచ్చింది. వృద్ధుడైన తండ్రిని చూడటానికి తిమతమలాడాడు వెంకటేశ్వరరావు మూడురోజులుశెలవు పెట్టి శారదతో చెప్పి గుడివాడకు ప్రయాణమయ్యాడు. తండ్రి జబ్బుతో ఉన్నాడు. మాసం నుంచీ మందూ మాకూ లేకుండా మంచంలో పడి ఉన్నాడు. అబ్బ, ఆనెలసిన మీసాల వెనుక దోబూచు లాడుతున్న విషాద జీవితం, ఆ తెగిపోయిన నులక మంచం మరచి పోదామన్నా మరపురావు. వెంటనే వెళ్ళి డాక్టరును పిలుచుకు వచ్చాడు "క్షయవ్యాధి! బ్రతికటం చాలాకష్టం" అన్నాడు డాక్టరు.

ఆ మాటా వాస్య. అంతా చీకటి మయంగా ఉన్నది. వెంకటేశ్వరరావు తన తండ్రియందం ప్రక్కగా నేకూర్చొని వున్నాడు. ప్రక్కనే క్రొవ్వొత్తి సన్నగా వెలుగుతోంది..."ఖు...ఖు... ఖు...అబ్బబ్బ! దగ్గు తెరవచ్చింది మంచి నీరు కావాలని సంజ్ఞ చేశాడాయన. మంచినీరు తెచ్చి తండ్రిని లేవదీసి పడుతున్నాడు. నిముషంగా ఒక గాలివచ్చి మినుకు మినుకుమంటున్న క్రొవ్వొత్తిని ఆర్పివేసింది. అతని తండ్రిశరీరం చల్లబడింది; కొయ్యబారింది. ఆ జ్యోతితో బాటు యీ జీవనజ్యోతి కూడా ఆరిపోయిందని తెలుసుకొనిగొల్లుమన్నాడు వెంకటేశ్వరరావు.

"నాన్నా! నాన్నా! ఎవరో తలపాగా అబ్బాయే...వచ్చి, ఈ ఉత్తరం యిచ్చి వెళ్ళాడు" అని అమాయకంగా అనుకుంటూ వెంకటేశ్వరరావు కాళ్లు పట్టుకున్నాడు రాధబాబు. అస్యాయంగా ఎస్తూరుని అనలు సంగతులు అడగటానికి వచ్చిన అర్ధాంగికేసి ప్రశ్నార్థకంగా చూశాడు. ఏమి చెప్పాలో తోస్తేగా! కళ్ళకీళ్ళు గిర్రున తిరిగాయి. పరిస్థితులను అవగాహన చేసుకొని అంకితితో ఊరుకున్నది శారద. తర్వాత కవళు తీసికొని చూశాడు. పైన తను పనిచేసే మిల్లు పేరు ఉన్నది. మేనేజరు దగ్గరనుంచి వెంటనే డ్యూటీలో జాయిన్ కమ్మని ఉత్తరం వచ్చిందేమో నమకొని కవరు చించిచూశాడు...వేయి రూపాయలు ఒక్కసారిగా వచ్చినంత పని అయింది. వెంకటేశ్వరరావు కళ్ళు అక్రు పూర్ణాలయినాయి...ఉద్యోగం పోయింది!

ఆనందంగా అర్ధాంగితోనూ, ప్రియపుత్రునితోనూ గడపిన ఆ రోజులకూ యీ రోజులకూ ఎంతో భేదమున్నది. వెంకటేశ్వరరావుకు స్థిరచిత్తతేమీ లేవు. స్నేహితునివద్ద కొంతడబ్బు తీసుకొని కాలం గడపుతూ ఉద్యోగానికై ప్రయత్నం చేశాడు..... ఏ ఉద్యోగమూ దొరకలేదు ... అందరూ మారిపోయారు. అందరి దృష్టులూ మారిపోయాయి. మిల్ క్లర్కు వెంకటేశ్వరరావు రైల్వేకూలీ వెంకన్నగా మారాడు రాధబాబు పని రైలు పట్టాలమధ్య వున్న బొగ్గును ఏరుకురావటం. శారదవాండ్రకి అన్నం వండిపెట్టేది. నివాసం స్టేషనువద్ద ఉన్న ఒక పూరి గుడిశె.

ఒక రోజు రాధబాబు రైలుపట్టాల మధ్యన ఉన్న బొగ్గును ఏరుతున్నాడు. ఆ పని హృదయంలో అనేక ఆశలు రేకెత్తుతున్నాయి. స్టేషను మాస్టరుగా రబ్బాయిలా తను కూడా ఎక్కగా నూరు వేసుకొని, బూట్లు వేసుకొని టోపీ పెట్టుకుంటే! అబ్బ! ఎంత బాగుంటుంది ఆ టోపీ! ఎంతో చక్కగా ఉంటాయా బూట్లు! ఈ ఆలోచనలతో వాడికి తన వెనుకన వస్తున్న రైలు శబ్దంకూడా వినపించలేదు. అట్లాగే వంగుని బొగ్గును ఏరుతున్నాడు. రైలు వస్తోందని ప్లాట్ ఫారమ్‌మీదకు వచ్చిన వెంకన్నకు యీ దృశ్యం కంటబడింది. భయంతో నోటినుండి మాటరాలేదు. 'రా...ధ... బా...బూ...!' వెంకన్న నోటినుండి అతి ప్రయత్నంమీద వచ్చిన యీ అక్షరాలు పూర్తియవుటకి ముక్కలు ముక్కలై నెత్తురుకారుతున్న రాధబాబు శవం మాత్రం చూడగలిగినాడాతడు...

రాధబాబు మరణవార్త విని మందం పట్టింది శారద. నాలుగు రోజులు మంచీ పచ్చీ ముట్టలేదు. శరీరం కాగిపోతోంది. దుందూ మాటాలేదు. ఈ నాలుగు రోజులూ వెంకన్న ఒకమూల కూర్చొని కుమిలిపోతున్నాడు. తనకు సరిగా కట్టగుడ్డా, తన తండ్రి లాగాయలేని ప్రభుత్వం! రాధబాబును రక్షించలేని తన్ను నిందించుకొన్నాడు.

శారద శరీరం కాగిపోతోంది. నెమ్మదిగా ఓపికనంతా చిక్కబట్టుకొని లేచింది; లేచి ఒక పనుపుకొన్నను మెడలో కట్టుకుంది. భర్త పెళ్ళినాడు కట్టిన మంగళసూత్రాన్ని చేతిలోనికి తీసుకొని నెల్లగా వెంకన్న వద్దకు వెళ్ళి మంగళసూత్రం అతని చేతిలో ఉంచింది...

ఆమె చెయ్యి యింకా అతని చేతిలోనే వున్నది ఆడవాళ్ళు ఎటువంటి పరిస్థితులలో తమ వంటిమీది నగలను, ముఖ్యంగా మంగళసూత్రాన్ని ఇస్తారో వెంకన్నకు అర్థమైంది. శారద చేయి చల్లగా వుంది. ఆమె యిచ్చిన మంగళసూత్రం అతని చేతిలో పాముల్లే పాకుతున్నట్లనిపించింది.

తన దగ్గరే భార్య ప్రాణప్రదంగా దాచుకొనవున్న ఆమంగళసూత్రంమీద రెండు కన్నీటి బిందువులు పోరిగాయి.

శాంతి గీతి

శాంతివారి జూప నేడు
కాంతిబాట నడువరా!
ప్రశాంత తటిని జేర నేడు
ప్రజల అండ నిలవరా!
ఘోర యుద్ధ మంతరించె
చితికిపోయె బ్రతుకు లెన్నో
పరమాణువుశక్తి జూపి
ప్రపంచాన్ని భయపెట్టే
నరహంతకుల గుండెలదుర
శాంతిమాట నొక్కగొంతు
నుచ్చరింపరా!
జగతిపైన ఇక ముందుకు
యుద్ధ పథము రూపుమాపి
శాంతికోడ జనులెల్లరు
స్వర్గ సుఖము పొందవలయు
శాంతివారి జూప నేడు
కాంతిబాట నడువరా!
ప్రశాంత తటిని జేర నేడు
ప్రజల అండ నిలవరా!
నిలవరా నిలవరా
ప్రజల అండ నిలవరా!
నడువరా నడువరా
కాంతిబాట నడువరా!
శాంతివారి జూపరా!...

జడ్. వి.

చావుతోటి సమరం

"సుధాన్"

పనివారల నడిపేస్థితో
పడవేసే ప్లానులతో
పరదేశపు పెట్టుబడీ
దారులతో పరికాతు
పడకకర్చే ప్లానులతో
పడుక్కుంది ప్రభుత!
ఎడమాయని పని చూపను
అడుగుతోంది జనత!
ముచ్చకాయ ముగ్గురుకై
మూడువేల జనం నోట
మట్టికొట్టు మంకుపట్టు
ఏ మాధిక్కారం బని
తెలుగుజాతి గ్రామికాళి
నూరే సూర కత్తి!
తెగచి కదన రంగమందు
దిగెను పిడికిలెత్తి!
మాతో మాటలు కావోయ్
మాతో వేషం కాదోయ్
సర్పంతో చెలగాటం!
చావుతోటి పెనుసమరం!
కామందుల అనుబంధం
కనిపెడ తాం కదనమందు
కాళ్ళబేర మాడం!
శ్రామిక సారంగావళి
సంకుల సమరాట్టహాస
సమయంలో కవట శల్య
సారథ్యం చేయబూన
కలవారల మెడ మెచ్చుల
కాశ బోవనీరు!
కసకట్టుల నాటకాల
ఆట కట్టుతారు!
ఏకీకృత, ఏకోన్ముఖ,
ఈప్సితాలు, ఆశయాలు,
ఈనాడే,
ఈడేరే శుభ సమయం!
ప్రలోభితుల, అరిపాలన
పనిపట్టే ప్రభతో!
వృకోధరులు నేలపైని
ఉన్నారీ సభలో!

గుడారాల బిడారు

రాజధానిలోన
రాటలుపాతేసు
చుట్టు గుడిసెలింక
కట్టవలెను
పాతకంబళీలు
ఈతాకు చాపలు
వచ్చునపుడు వెంట
తెచ్చుకోండి!

వాములు తినే సాములకు పచ్చగడ్డి ఫలహారం!

పినాయకుపికన్న రెండు కుడుము లెక్కువతిన్న వాహనాలు!

తిరువేంద్రం కార్పొరేషన్‌లో ప్రజాసోషలిస్టులు అధిక సంఖ్యాకులు. కార్పొరేషన్‌లో అవినీతి లంచగొండితనం పెచ్చుమీరి పోతున్నదనీ, అవినీతి నిర్మూలక కమిటీ నొకదానిని కార్పొరేషన్ నియమించింది. ఈకమిటీ విచారణలో తేలిన సారాంశ మేమంటే అవినీతిపరులంతా కాంగ్రెస్ ఆఫీసర్లేనని! తదన్యులు కానేకాదని!

మ్యూనిసిపల్ ఎన్నికలకు కార్పొరేషన్ కొన్నిగడ్డి సహితం, ఆ ఎన్నికల నోటీకి అందనీయకుండా, కొందరు "గంగిగోవులు కాజేస్తున్నారట!"

ఈ వారం 'డబ్బు మతలబు' గురించి ఒక తాజా వార్త. అస్సాంహిల్స్ అగ్నేయ ప్రాంతాలలో విపరీతమైన కరువు వ్యాపించింది. ఇంతవరకూ తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న వర్తక వాణిజ్యాలు నిలుపు చేయబడ్డాయి. క్షామపీడితుల సౌకర్యార్థం కరువుతో బాధపడే ప్రతివారికి తక్కువ ధరలకు బియ్యం సప్లయి చేయాలనే ఆదేశాలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఒక కమిషనుని వేసి పరిస్థితులు చూసి తెలుసుకరమన్నది. కమిషన్ సలహా ప్రకారం కేంద్ర ప్రభుత్వం చౌకగా బియ్యాన్ని అందించే నిమిత్తం 12 లక్షల రూపాలను యంజూరు చేసింది.

బియ్యం సప్లయి విరివిగా జరగాలనే ఉద్దేశ్యంతో స్థానికాధికారులు నూరుమంది బియ్యపు వర్తకులకు లైసెన్సులను యిచ్చారు. వీరంతా షిల్లాంగులోని ఆధరైడ్డు డీలరుపద్ద బియ్యం కొని తెస్తారు. తమ తమ ప్రాంతాలవారికి కొన్ని ధరకు విక్రయిస్తారు. బియ్యరవాణాకయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. ఈ వర్తకులు మరుగు ఒక్కింటికి కి అరాలు లాభం వేసుకొని అమ్ముకోవచ్చును. ఇదీ ప్రభుత్వ ప్లాను ప్లాను నిండాకి చూడ్డానికి బహు బాగు! కాని ఒక్కటే చిక్కు వచ్చి పడింది. ఆ బియ్యం మాత్రం కరువు బాధితుడన్న వాడికెవడికీ అందలేదు! అనే వచ్చిన యిబ్బందిల్లా!

నరరూప మూషికరాజం

ఈ స్కీము నంతా సక్రమంగా నిర్వహించగల బాధ్యత ఒక "సప్లయిఇన్ స్పెక్టరు" కు అప్పగించబడింది. డీలర్లకు బియ్యాన్ కోటాలను యివ్వడం, డబ్బు పుచ్చుకోవడం, రవాణాకయిన ఖర్చులను వర్తకులకు శాంక్షన్ చేయడం అంతా ఈ ఆఫీసుగారే! పెత్తనం! బోడి పెత్తనం!

అయితే బియ్యపు బస్తాలు మాత్రం ధారాళాహికంగా, షిల్లాంగ్ లోని బ్రాబజార్‌కు నడిచి వెళ్ళిపోయాయి బ్రాబజార్‌లో బియ్యం అమ్మకంపై ఎట్టి నిషేధమూలేదు. కనక బియ్యపు బస్తాల అమ్మకం జోరుగా నాగిపోయింది. ఆ బస్తాలమీద ప్రభుత్వం పెట్టుకున్న గుర్తులు మాత్రం గుర్తులుగానే వున్నాయి; ఆ గుర్తుతోనే పట్టుబడ్డాయి.

బియ్యంరవాణాకయి ఖర్చులేనూ, కమిషన్‌లేనూ, బియ్యపు చిల్లర వర్తకులకు, ఈ ఇన్‌స్పెక్టర్‌కు మధ్య తగవులు వచ్చాయి. తత్ఫలితంగా పెద్ద వర్తకులకు బియ్యం సప్లయి చేయక, తన స్నేహితుల పేర నమోదుచేయించి, "మూడిన్తి మొచ్చిన ధరలకు" అమ్ముకోగడ్డాడు! ఇలాగ పోయిన బియ్యం మొత్తం సరుకులో 80% ఆఫీసరు చేస్తున్న అక్రమమంతా ఒక నాడు బయటపడింది. షిల్లాంగ్ నుంచి ఒక వర్తకుడు వచ్చి తన ట్రక్కునిండా బియ్యం నింపుకుని అమ్మకానికి పోతుండగా ఇన్‌స్పెక్టరు వచ్చి బెదరించాడు, ఆ సరుకులో అక్రమ బియ్యం వున్నదన్నాడు. 1000 రూపాలు నజరానా చెల్లించుకుని ఆ వర్తకుడు బయటపడ్డాడు.

పట్ట పగలు దోపిడీ

ఇటువంటిది కాకుకాని, ఇంతకంటె ఘోరమైనది ఇంకొక ఉదంతం ఒస్సా నుండి ఈ వారం బయట కొచ్చింది. శ్రీకృష్ణబోస్ మాజీ ఫైనాన్స్ మంత్రి. ఆయన ఎన్నికల పిటీషను ఈ మధ్యనే ట్రిబ్యునల్ ముందు విచారణకు వచ్చింది.

ట్రిబ్యునల్ విచారణ జరుగుతుండగా కోర్టు ఆవరణలో ఒక కాంట్రాక్టరు నిల్చుని వున్నాడు ఆ కాంట్రాక్టరుకూ మంత్రిగారికీ యిచ్చిన సమ్మాలు వాయవం, పుచుకున్న వాయవం సంబంధమేదో వున్నదని ప్రతిపక్షపు న్యాయవాదికి తెలుసును; కనుక వారాత్తుగా ఆ కాంట్రాక్టరును పిలిపించి, బోను ఎక్కించాడు.

ఆ కాంట్రాక్టర్ ఈదిగువ సమాచారం సాక్ష్యంలో చెప్పాడు: (అ) ఈ కాంగ్రెస్ మాజీ మంత్రి ఎన్నికల ఖర్చులకై నేను 2 వేలు ముట్టజెప్పినమాట నిజమే! ఆ డబ్బు కూడా సక్రమే చేశాను. (ఆ) 51 52 లలో నేను చెల్లించవలసిన ఆదాయపుపన్ను 61 వేలపై చిలుకు, అంగులో 28 వేలనే చెల్లించాను. అది చెల్లించిన తేదీ యా? 53 మార్చి మొదటి తేదీ- అవును; అదేచెల్లించవలసిన ఆఖరు రోజు (ఇ) కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ఖర్చుల నిమిత్తం మిజులకి కొంత సొమ్మును చెల్లించాను; ఎంతో మరి నాకు సరిగ్గా గుర్తులేదు.

కిడ్వాయ్ నరోజశర్మగారంటుంటి మాజీమంత్రిశ్రీకృష్ణబోస్, సోషలిస్టు అభ్యర్థితో పోటీచేసి గెలిచాడు. ఎన్నికలలోపల డబ్బు.డి బస్సులు కాంట్రాక్టర్ల జీపుకార్లు వాడుకున్నాడు. వీటిని గురించి ఖర్చులు తన జమాఖర్చులలో వ్రాయలేదు. సోషలిస్టు అభ్యర్థి ఈ యు. పి. మంత్రి ఒకాయన అవినీతికి పాల్పడ్డాడని దానిని రుజువుచేసేందుకే పత్రాలను ఆయన తీసుకు వెడుతున్నాడు. ప్రధాని నెహ్రూ దేతికి పత్రాలనీయవలెనని, నెహ్రూ బసకు వచ్చాడు. సర్క్యూట్ హౌసుకు రాగానే ఆ మంత్రికూడా నెహ్రూబసలోనే దురదృష్టవశాత్తూ అప్పుడే వుండటం తటస్థించింది యు. పి. మంత్రి ఈ కాంగ్రెస్ ప్రముఖుని గుర్తించి, వెంటనే "సెక్యూరిటీ ఆఫీసర్లకు" కొంచెం జాగ్రత్తపడమని ఆదేశించాడు. గేటులోనే కాంగ్రెసు ప్రముఖుని అడ్డగించి సెక్యూరిటీ ఆఫీసర్లు బయటకు నెట్టివేశారు. ఏ మి జేయాలో తెలియక, ఆయన శాడ్ యహుల్, సర్క్యూట్ హౌసుల మధ్య తిరుగుతుండగా పోలీసులు అతనిని అరెస్టు చేశారు. ఏమీ అంటే ఎవరో తెలియని అనుమాన ప్రవర్తనగల వ్యక్తి ఒకడు తిరుగుతున్నాడని, ఆ దారినే అనతికాలంలో నెహ్రూగారు పోతుండగా ఈ అపరిచితవ్యక్తి ఇట్లా తిరగడం అనుమాన హేతువని పోలీసులు సాక్షి చెప్పారు.

ఏ. ఐ. సి. సి. సభ జరిగిన లక్ష్మీ మిల్సు ఆవరణలో అతనిని నిర్బంధించి ప్రశ్నలు వేశారు. తరువాత చట్టా పోలీసు స్టేషన్‌లో లాక్‌అప్‌జేసి 3 రోజులుంచారు. అరెస్టు వారెంటులేదు. కారణం లేదు!

ఇదేకాదు, ఇలాటి వెన్నో!

నేడు పరిపాలనా యంత్రమంతా అవినీతితో దుర్గంధ భూయిష్టంగానే వుంది. లంచగొండితనం బ్లాక్‌మార్కెట్లు అక్రమ పక్షపాతం, కాంగ్రెసు ఆఫీసర్లకు కొట్టిన పిండి అయిపోయింది!

(క్రాస్‌రోడ్స్ నుండి)

కొత్తగూడెం హాస్పిటల్లో గని కార్మికుల దుస్థితి

వార్డు సిస్టర్ల నిర్లక్ష్య నిరంకుశ పద్ధతులు

కొత్తగూడెంలో బొగ్గుగని కార్మికుల ఉపయోగం కోసమై కంపనీ ఒక హాస్పిటలును నడుపుతూంది. కాని, అధికారుల అలక్ష్యం, సిస్టర్ల నిరంకుశత్వం ఫలితంగా ఆ హాస్పిటలు కార్మికులకు యమలోకంగా తయారయిందని మా విలేఖరి వ్రాస్తున్నాడు.

కొత్తగూడెం బొగ్గుగని వారి కొరకు కంపెనీవారు ఒక పెద్ద హాస్పిటల్ కట్టించారు. హాస్పిటల్ చూచుటకు అలంకారముగా వున్నదేగాని, ఇందు కార్మికులకు సౌకర్యముగాని, సరియైన చికిత్సగాని, జరగడంలేదు.

ఉదయము 8 గంటలకు హాస్పిటలు తెరవబడినా రోగులకు మాత్రం 9-30 నుండిగాని మందులు ఇవ్వరు. ఇందులోమూలంగా రోగులు గంటల తరబడి హాస్పిటల్ ముందు వుండాలిసి వస్తూంది.

రోగుల ఆహారము

హాస్పిటల్‌లో పడకమీద వున్న ప్రతిరోగికి వుదయము 8 గంటలకు క్రింద రోజున చేసిన ఒక గోధుమ రొట్టె యిస్తారు. అదికూడా సరిగా వుడకని రొట్టె దీనితర్వాత "టీ". ఈ "టీ" అచ్చము బెల్లపురసము. ఇందులో పాలు ఏమాత్రము కనబడవు. జ్వరపురోగులకు 11 గంటలకు పాలు, డబుల్ రొట్టె యిస్తారు. ఈ రొట్టెలు పంటాలవుండి వార్డుబాయి తేగానే, ఇంకా స్టీలు వున్న సిస్టర్ ఈ రొట్టెలు తన అలమారులో పుచుకొని, పొడిరొట్టెలు తీసి రోగులకు యిస్తుంది. ఇవి నిలవ రొట్టెలగుటచే ఎండిపోయి, నమలడము పాడయి పుటాయి. ఇక జ్వరములేని-రోగులకు అన్నము పెడతారు. ఈ అన్నము ఇవరకు, 17 6-53 కు పూర్వము ఎర్రగా తిన కక్కము గాకుండా ఉండేది. రోగుల ఆందోళన చిత్రంగా ఇప్పుడు దాపించి వండించుచున్నారు. కాని, ఈ అన్నములో రోగికి కడుపు నిండదు. చాలదు.

రోగుల కలివిడి

ఈ హాస్పిటల్‌లో మొత్తం ఎనిమిది వార్డులున్నాయి. కాని ఇంతవరకు క్షయరోగులకు ఒక వార్డు మాత్రం ప్రత్యేకముగా లేదు. మెడికల్ వార్డులో క్షయరోగులను ఇతర రోగులను కలిపి వుంచుతున్నారు. ఉమ్మి, ఎక్స్‌రే పరీక్షలద్వారా క్షయ వున్నదని నిర్ధారణ అయినప్పటికి రోగులను, ప్రత్యేకించుట లేదు. అందరిని కలిపి వుంచుతూ ఒకే ఒక థర్మామీటరుతో అందరికి జ్వరము చూస్తూన్నారు. అధికపక్షము ఉమ్మి వేసుటచే డస్టులను ప్రత్యేకించుటగాని, వేరుచేయుట చేయుటగాని, జరగుటలేదు. ఇదే విధముగా, వి.డి. (సుఖరోగాల) వార్డులో కూడా జరుగుతూంది.

ప్రసూతివార్డునకు రోమను బ్యాధలికుల్లైన సిస్టర్లు యింఛార్జీ. ఈ సిస్టర్లు డాక్టరు నూడిమందులు వ్రాసినా యివ్వరు. తెలిసిన ఏళ్ళగయేనా యిదేరుని అడిగితే అతనిమీద డాక్టరుకు ఏవో మాటలు కల్పించి చెప్పి "డిస్‌ఛార్జీ" చేయించుట జరుగుతూంది. ఇంగుకు ప్రసిద్ధి కాజువాల్టీ వార్డు సిస్టరు రొజాలియా. ఈ సిస్టరు రోగులతో పోట్లాడని రోజంటూ లేదు. ఈమె రోగులను 'ఫూల్', 'నాన్ సెన్స్' మొదలగు మాటలు; యిష్టమొచ్చినట్లుగా మాట్లాడుతుంది. ఆ మెను గట్టిగా ఎదురించిన రోగికి ఒక డాక్టరు 17 6 53 న పెన్సిలిన్ ఇంజక్షన్ వ్రాస్తే తన అలమారునందు స్టాకు వున్నప్పటికిని ఆమరునాడు ఇవ్వటం జరిగింది. పడక నెంబరు 29, అప్పారావు అనే రోగి భోజన విషయంలో ఈ సిస్టరుతో గట్టిగా వాదించాడని, డాక్టరు అతనికి "పెన్సిలిన్ ఇంజక్షన్" వ్రాసి నప్పటికి ఇవ్వలేదు. ఆ రోగి తన కాగితము తీసుకొనివెళ్ళి రిపోర్టు చేయగా, సూపరింటెండెంట్ ఈ ఇంజక్షన్ ఎందుకు ఇవ్వలేదో విచారణ చేయమని వార్డు డాక్టరుకు వ్రాయగా, ఆ డాక్టరు సిస్టరును అడిగిన పిమ్మటనే ఇచ్చినది. ఈ డాక్టరు ఏమి వ్రాయమన్నాడో, సిస్టర్లు యేమి చేయుచున్నారో తెలియని అమాయక కార్మికుల గతి ఏమౌంది?

మెడికల్ వార్డు సిస్టరు (మార్సిలిన్) తమ మతస్థులైనవారిని ప్రేమతో — చూడడం, ఇతరరోగులు పిలిచినా నిర్లక్ష్యంగా చూడడంజరుగుతూంది. డాక్టరు కంటే ముందుగానే సిస్టర్లు రోగులను ఇంటికి వెళ్ళమని నిర్బంధించుచున్నారు. క్యాజుఆల్టీ వార్డులో శాకపాటు పోషం (నెంబరు 3 యింక్లయిన్ పిల్లకు) మల్లారపు చంద్రమ్మ (నెం. 4 యింక్లయిన్ పిల్లర్) పాదములపై యము కలు విరిగి హాస్పిటలు చేరారు. వారికి 17-6-53న బట్టలు వేశారు. 18న ఇంటికి వెళ్ళమన్నప్పటికీ, బలవంతంగా (వద్దువలేని పరిస్థితిలో) పంపించివేశారు.

కంపెనీ అధికారులు, ఫీల్డ్ సర్జన్‌గారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలని కార్మికులు ఆందోళన చేస్తున్నారు

మా కేరళ లేఖ:

ఐక్యకేరళ ఉద్యమ బహుళప్రచారం

విస్తృతమొనర్చ వలసినదని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

కేరళ రాష్ట్ర కమిటీ, తిరువాంకూర్-కొచ్చిన్, మలబార్ కమ్యూనిస్టు పార్టీ కమిటీల సంయుక్త సమావేశం జులై 11-15 తేదీలలో ఎర్నాకులంలో జరిగింది. తాలూకా, డివిజను కమిటీల ప్రతినిధులు పెక్కుమంది హాజరయారు. సంవత్సరాది పండుగనుండి గ్రామగ్రామాన, నగరాలలోను ఒక వారం రోజులు ఐక్యకేరళ ఉద్యమ ప్రచారాన్ని కావించవలసిందని, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఐక్యకేరళోద్యమ ఆశయాలను ప్రచారం చేయవలసిందనీ, కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు, కేరళ ప్రజలకు పై సమావేశం పిలుపు నిచ్చింది.

సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్, కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ ఏ. కె. గోపాలన్ హాజరయారు. సమావేశంలో ఐక్య కేరళసమస్యను సాకల్యంగా చర్చించారు. ఐక్య కేరళ కమిటీ తీసుకున్న విధానాలకు స్వాతంత్ర్యం చెప్పి, మళయాళీ ప్రజల చిరకాలవాంఛ అయిన ఐక్య కేరళను నిర్మించుటకై తగు ఏర్పాటులను కావించాలని నిర్ణయించారు.

కొన్ని ముఖ్య సూచనలు

అతి త్వరలోనే ఐక్యకేరళ కమిటీ, కేరళలోని అన్ని పార్టీల కన్వెన్షన్ ఏర్పాటు చేయవలెనని, పార్లమెంటు, అసెంబ్లీ కాన్సిలు, మున్సిపాల్టీ, పంచాయితీ బోర్డుల సభ్యులనుకూడా ఆహ్వానించవలెనని, మళయాళభాష మాట్లాడే నీలగిరి సౌత్ కెనరా జిల్లాలనుండి ప్రతినిధులను రావించవలెనని, తీర్మానించారు. సమావేశానికి పీరేగాళ, రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థలు, సాంస్కృతిక సంఘాల, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మొదలగు తదితర సంస్థల ప్రతినిధులనుకూడా ఆహ్వానించాలని కోరారు. జరగబోయే స్వాతంత్ర్య ప్రజాసంయుక్త సమావేశం ఐక్యకేరళను సాధించేటందుకై ఒక కార్యక్రమాన్ని సూచించవలెనని కోరారు.

సదరన్ ప్రావిన్సు, వెస్టుకోస్టు ప్రావిన్సుల నినాదాలు ఐక్యకేరళ ఉద్యమానికి, ప్రయత్నాలకు భంగకరమని వాటిని ప్రతిఘటించవలెనని సమావేశంలో కోరబడింది. ఐక్యకేరళ సాధనను ఈ క్రింది నినాదాలను రూపొందించారు.

1. నీలగిరి, సౌత్‌కెనరా జిల్లాలోని మలబార్ జిల్లా మళయాళం ప్రాంతాలు తిరువాంకూర్- కొచ్చిన్‌లతో కలసిపోవాలి.

2. తమిళ మెజారిటీ గల తిరువాంకూర్ - కొచ్చిన్ స్టేటులలోని ప్రాంతాలు అవశిష్ట మద్రాస్ రాష్ట్రంలో చేరవలెను. ఇదే ఐక్యకేరళ, తమిళ రాష్ట్ర నిర్మాణానికి రోహదకారి.

3. యునైటెడ్ కర్నాటక స్టేటు, నిర్మించబడాలి.

4. ఈ ప్రాంతాలలోని వివాదగ్రస్త సరిహద్దు నిర్ణయాలను కొండపోగు కమిషన్ వ్యాపారాన్ని న్యాయమైన పరిష్కారం కావింపబడాలి.

5. ఐక్యకేరళలో మిగిలివున్న సైనారిటీ కమ్యూనిటీ యొక్క భాషను, సంస్కృతిని, విద్యను, ఉద్యోగాలను గ్యారంటీ చేయబడాలి.

6. తిరువాంకూర్ - కొచ్చిన్ స్టేటు "పార్ట్ బి" స్టేటు స్థానికి చేర్చబడాలి.

ఉద్యమ నిర్మాణం

సమావేశం వారు, అంతర్జాతీయ పరిస్థితులను చర్చించారు. ప్రపంచశాంతి కౌన్సిల్ కావించిన విజ్ఞప్తిని సభవారు తమ హర్షామోదములను తెలిపారు.

ఎన్నికల తదనంతరం భారతదేశ రాజకీయ, ఆర్థిక జీవిత పరిస్థితులను సమీక్షించి కొన్ని ముఖ్య సూత్రాలను రూపొందించారు.

భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నదనీ, ప్రజలు అవస్థలపడిన వస్తువు ధరలు త్రిగ్గిపోయి, కొనలేనివలసిన ఆహార దినుసులవంటి ప్రధాన వస్తువుల ధరలు హెచ్చిపోయినవని ఇది ప్రజలను సంకటపరిస్థితిలో పెట్టిందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం కేరళలోని కొబ్బరిపై పరిశ్రమపై సుంకాలను విధించి కుట్రకొట్టింది. కనుక సక్రమమైన ధరలను ప్రభుత్వం నిర్ణయించి వరకు కేరళ ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు సానుభూతిపరులు ఆందోళన కావించవలెనని, సమావేశం విజ్ఞప్తి చేసింది.

కేరళలో క్షామ పరిస్థితులున్నప్పటికీ, నిరుద్యోగం హెచ్చింది. కోరింది.

ఆహారపదార్థాల ధరలు చుక్కలంటుతున్నాయి. కనుక వెంటనే ప్రభుత్వం రేషన్ పనులను ప్రారంభించాలని సమావేశం కోరింది. ఈలోపుగా రేషన్ పనులను నిర్వహించేందుకు అనధికార సంఘాలను నిర్మాణం చేయవలెనని నిర్ణయించబడింది.

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాలు ఈ మధ్య తిరువాంకూర్ - కొచ్చిన్ స్టేటులో కావించిన దాడి, హింసాకాండను కొందరు కాంగ్రెస్‌వాళ్లు బలపరిచారు. ఈ